సంపుటి - 6 జూలై - 2023 సంచిక - 11

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.............................................3

మానవ జీవితం ..............................................5

మహా శుక్రవారం .............................................7

పునీత బొనవెంతూర్ ............................................9

బైబిల్ దర్శనం.................................................11

భారతభూమి తొలి సువార్తీకుడు ................................13

శుభవచనం బైబిల్ క్విజ్.......................................15

ఇంద్రధనుస్సు...................................................17

ఏంజెల్స్ కార్నర్................................................18

యువ స్పందన ..................................................19

బైబిల్ దృశ్యమాలిక.............................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు...........................23









**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో — ఫాదర్ ఎబిన్

Mr. M. సత్యం — సిస్టర్ క్రిస్టీన CMC

Mrs. K. శ్రీలత — Mr. J. లూర్దు స్వామి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల - 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadb@gmail.com

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**నేను మీకు ఆజ్ఞాపించిన దంతయు**
**వారు ఆచరింప బోధింపుడు.**
**ఇదిగో లోకాంతము వరకు సర్వదా**
**నేను మీతో నుందును**
**అని అభయ మొసగెను.**

(మత్తయి 28, 20)

ఏప్రిల్ నెల
శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి
ఓ. చంద్రశేఖర్, బెల్లంపల్లి
రెండవ బహుమతి
షాన్ జోబిన్, బెల్లంపల్లి
మూడవ బహుమతి
వై. రమేష్, వెంకటాపూర్

బహుమతులు విచారణ గురువుల ద్వారా
అందజేయబడుతాయి

ఏప్రిల్ నెల
ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి
కె. రిషిక్, జన్నారం
రెండవ బహుమతి
జోనాథన్, బెల్లంపల్లి
మూడవ బహుమతి
బి. రక్షిత, మంచిర్యాల

బహుమతులు విచారణ గురువుల ద్వారా
అందజేయబడుతాయి

# తండ్రి గారి సందేశం....



# సంఘం (శ్రీ సభ) - దేవుని ఆలయం

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

ప్రియ సహోదరీ సహోదరులారా, విశ్వాన్ని, ఆకాశమును, భూమిని మరియు మానవులను దేవుడు ఎందుకు సృజించాడు? దేవుడు నిజంగా మానవులతో సహవాసం చేయాలని కోరుకున్నాడు. "దేవుని ఆలయము, అవిశ్వాసుల విగ్రహములతో ఎట్లు ఏకీభవింపగలదు? ఏలయన, మనమే సజీవుడగు దేవుని ఆలయము గదా? 'నేను నా నివాసము వారితో ఏర్పరచుకొందును, వారి మధ్యనే జీవింతును. నేను వారికి దేవుడనగుదును, వారు నా ప్రజలగుదురు' అని దేవుడే స్వయముగ పలికెను గదా?" (2 కొరింతీ 6,16) అని పరిశుద్ధ గ్రంథం మనకు నేర్పిస్తుంది. యేసు ప్రభు మనలను విమోచించి తనతో, తన తండ్రితో సహవాసానికి తెచ్చుకున్నాడు. "మీకు నేను తండ్రిని అగుదును. మీరు నా బిడ్డలగుదురు. అని సర్వశక్తిమంతుడగు ప్రభువు పలుకుచున్నాడు" (2 కొరింతీ 6,18).

దేవుడు తన ప్రజల మధ్య నివసిస్తాడనే ఈ సత్యమును అర్థం చేసుకోవడానికి ఆ సత్యమును సంఘముతో (శ్రీ సభతో) కలిసి గ్రహించినప్పుడు సంఘ ప్రాధాన్యత మనకు అర్థమవుతుంది. క్రొత్త నిబంధన ప్రకారం, సంఘము దేవుని ఆలయం, ఆత్మీయ గృహం (1 పేతురు 2,5). ప్రతి క్రైస్తవుడు ఆత్మ సంబంధమైన ఇంటిలో (సంఘంలో) సజీవమైన రాయి (1 పేతురు 2,5). ఆ కట్టడమంతా (సంఘమంతా) ఆత్మయందు దేవుని నివాసస్థలంగా రూపొందుతోంది (ఎఫెసీ 2,21-22).

సంఘము దేవుని ఆలయం. సంఘము లేక శ్రీసభ ఏవిధంగా దేవుని ఆలయమో అని మనం తెలుసుకుందాం.

**1. సంఘం (శ్రీ సభ) దేవుని కలిసికొను చోటు**

మొదటిగా, సంఘము దేవుడు మానవులు కలిసికొనే చోటైయుంది. దేవుడు మానవుడూ సహవాసమందు ఏకమయ్యేది సంఘంలోనే. యిస్రాయేలీయులు సీనాయి పర్వతము వద్దకు వచ్చినప్పుడు, మోషే ద్వారా దేవుడు వారికి ధర్మశాస్త్రమును, ఆరాధన స్థలాన్ని ఇచ్చాడు. ఆరాధన స్థలం "సమాగమపు గుడారం" అని పిలువబడింది. ఎందుకంటే అది దేవుడైన యావే మోషేతోను, తన యాజకులతోను, తన జనులతోను కలిసికొన్న చోటు (నిర్గమ 29,42). ఎడతెగని దహన బలులు ప్రత్యక్ష గుడారపు ద్వారము వద్ద అర్పించబడుతూ ఉండేవి. ఎందుకంటే దేవుడు ఇలా తెలియజేశాడు. "ఈ దహన బలులను అన్ని కాలములందు అన్ని తరములవారు గుడారము గుమ్మము నొద్ద ప్రభుడనైన నాకు సమర్పింపవలయును. నీతో మాటాడుటకు అచట నేను సాక్షాత్కరింతును. అచట నేను యిస్రాయేలీయులకు

సాక్షాత్కరించెదను. నా సాన్నిధ్యము వలన ఆ చోటు పవిత్రమగును" (నిర్గమ 29,42-43). సహవాసంలో దేవుడు తన ప్రజలు ఏ స్థలంలో కలుసుకోవాలో నిర్ణయించాడు.

క్రొత్త నిబంధనలో తన ప్రజలతో దేవుడు కలుసుకోవడానికి కోరుకున్న చోటు "సంఘం". మనం క్రీస్తు సువార్తకు లోబడినప్పుడు, క్రీస్తు రక్తమునందు మనం మన పాపములనుండి కడుగబడి, దత్తపుత్రత్వము ద్వారా దేవుని కుటుంబంలోనికి తీసుకురాబడ్డాము (ఎఫెసీ 1,5; గలతీ 4,6). క్రైస్తవులుగా మారినవారు కేవలం దేవుని ఎరిగినవారు మాత్రమే కాదు, దేవునిచేత ఎరుగబడిన వారు, దేవుని స్వాస్థ్యములోనికి వచ్చినవారు (ఎఫెసీ 1,14; గలతీ 4,9). మనం దేవుని కుమార్తె కుమారులుగా క్రీస్తు ద్వారా జీవమునకు వారసులమయ్యాం (రోమా 8,17; గలతీ 4,7). దేవుని కుటుంబమైన సంఘంలో మనం చేర్చబడ్డాం. సంఘములో దేవునితో సహవాసమందు మనము నడుస్తాము. ఆయనతో జీవములో పాలుపంచుకుంటాము.

## 2. సంఘం (శ్రీ సభ) దేవుని నివాస స్థలం

రెండవది, సంఘము దేవుని ఆలయం ఎందుకంటే అది దేవుని నివాస స్థలం. తన ఆలయంలో దేవుడు మనతో కలిసికొనడం మాత్రమే గాక, దాని యందు ఆయన మనతో నివసిస్తాడు. సంఘం ద్వారా దేవుడు తన జనుల మధ్య నివాసం చేస్తాడు.

"నేను యిస్రాయేలీయుల నడుమ వసింతును. వారికి దేవుడనై ఉందును. నేను యిస్రాయేలీయులకు ప్రభువును, దేవుడనై వారి నడుమ వసించుటకు ఐగుప్తు నుండి వారిని తోడ్కొని వచ్చితినని ప్రజ గుర్తించును. ఔను, నేను వారి ప్రభుడను, దేవుడను" (నిర్గమ 29,45-46). ప్రత్యక్ష గుడారము దానికి సంబంధించిన సమస్తము వారి మధ్య దేవుని ప్రసన్నతను యిస్రాయేలీయులుకు గుర్తుచేస్తుంది. దేవుడు యిస్రాయేలీయులుకు చేసిన వాగ్దానము ననుసరించి, ఆయన ప్రత్యక్ష గుడారాన్ని తన మహిమతో నింపాడు (నిర్గమ 40,34). దేవుని నడిపింపును సూచించడానికి పగలు మేఘస్తంభము, రాత్రులందు అగ్ని స్తంభము వారి ముందర నడిచింది (నిర్గమ 40,36-38; సంఖ్యా 9,15-23). ప్రత్యక్ష గుడారము ద్వారా వారిని నడిపిస్తూ దేవుడు తన జనుల మధ్య నివసించాడు.

క్రొత్త నిబంధనలో సంఘము దేవునికి నివాస స్థలము. కొరింతీలోని సంఘానికి పౌలు ఇలా వ్రాశాడు. "దేవుని ఆలయము, అవిశ్వాసుల విగ్రహములతో ఎట్లు ఏకీభవింపగలదు? ఏలయన, మనమే సజీవుడగు దేవుని ఆలయము గదా? 'నేను నా నివాసము వారితో ఏర్పరచుకొందును, వారి మధ్యనే జీవింతును. నేను వారికి దేవుడనగుదును, వారు నా ప్రజలగుదురు' అని దేవుడే స్వయముగ పలికెను గదా?" (2 కొరింతీ 6,16). ఎఫెసీ 2వ అధ్యాయములో పౌలు ఇలా అన్నాడు. "అన్యులారా! మీరు ఇక పరదేసులను, పరాయివారును కారు. మీరు ఇపుడు పరిశుద్ధులు, దైవప్రజలతో సహపౌరులు. దేవుని కుటుంబములో సభ్యులు. క్రీస్తు యేసు మూలరాయిగా అపోస్తలుల చేతను ప్రవక్తల చేతను వేయబడిన పునాదిపై మీరును నిర్మింపబడినవారే. ఆ భవనమునంతయు ఒకటిగా నిలిపి, దానిని ప్రభువు నందు పవిత్ర దేవాలయముగా పెంపొందించువాడు క్రీస్తే. ఆయనతో ఏకత్వము వలన మీరును అందరితో కలిసి ఒక గృహముగా నిర్మింపబడుచున్నారు. అందు దేవుడు తన ఆత్మ ద్వారా నివసించును" (ఎఫెసీ 2,19-22).

**దేవుడు క్రైస్తవులలో రెండు విధాలుగా నివసిస్తాడు:**

1. ఆయన ఆత్మ ప్రతి క్రైస్తవునిలో నివసిస్తుంది. క్రైస్తవుని హృదయం దేవుని ఆలయం. అందుకే, క్రైస్తవులు తమ దేహాలను అపవిత్రత నుండి శుభ్రంగా ఉంచుకోవాలని ఉద్దేశిస్తూ "వ్యభిచరింపకుడు. మానవుడు చేయు ఏ ఇతర పాపమైనను అతని శరీరమునకు వెలుపల ఉండును. కాని వ్యభిచరించు వ్యక్తి తన శరీరమునకు వ్యతిరేకముగ పాపము చేయును. మీ శరీరము మీ యందు వసించు పవిత్రాత్మకు ఆలయమని మీకు తెలియదా? ఆ ఆత్మ దేవునిచే ఒసగబడినది కాదా? మీరు మీకు చెందిన వారు కారు" (1 కొరింతీ 6,18-19) అని పౌలు బోధించాడు.

2. క్రైస్తవుల సహవాసమైన సంఘమనే దేహమందు దేవుని ఆత్మ నివసిస్తాడు. కొరింతీ సంఘాన్ని గూర్చి పౌలు ఇలా వ్రాశాడు, "మీరు దేవుని ఆలయమని, దేవుని ఆత్మకు నివాసమని మీకు తెలియదా?" (1 కొరింతీ 3,16). "మీరు" అనే ఈ పదం గ్రీకు భాషలో బహువచనంలో ఉపయోగించబడింది. కేవలం ఒక క్రైస్తవుని ఉద్దేశించో లేదా కేవలం కొరింతీ సంఘం గురించి ఉద్దేశించో పౌలు మాట్లాడటం లేదు.

దేవుని ఆలయమైన సంఘముగా, క్రీస్తు నందు మనం దేవునితో కలిసికొనడం మాత్రమే గాక, ఆయన మనలో ఎల్లప్పుడు నివసిస్తూ, మనతో నడుస్తాడు. క్రైస్తవ జీవితాన్ని మనం నమ్మకంగా జీవిస్తున్నట్టయితే, దేవునితో మనం దైవీక సహవాసమందు నడుస్తాం. ఆయన సహవాసము, బలము లేకుండా శోధనను గాని, కష్టాన్ని గాని మనం ఎదుర్కోలేము.

**3. సంఘం (శ్రీ సభ) దేవుని ఆరాధించు చోటు**

మూడవది, సంఘము దేవుని ఆలయముగా, దేవుని ఆరాధనా స్థలము. పేతురు ఇలా అన్నాడు. "ఆధ్యాత్మిక దేవాలయమును నిర్మించుటలో సజీవశిలలుగ మిమ్ము ఉపయోగింపనిండు. యేసు క్రీస్తు ద్వారా, ప్రీతికరమైన ఆధ్యాత్మికమగు బలులను దేవునకు అర్పించుటకు మిమ్ము పవిత్రమైన యాజకులుగ చేయనిండు" (1 పేతురు 2,5). అంతేకాక, "మీరు ఎన్నుకొనబడిన జాతి, రాచరికపు యాజక బృందము, పవిత్రమైన జనము, దేవుని సొంత ప్రజలు, దేవుని అద్భుత కార్యములను ప్రకటింప ఏర్పరుపబడిన వారు. ఆయనయే మిమ్ము చీకటి నుండి అద్భుతమగు తన వెలుగులోనికి పిలిచెను" (1 పేతురు 2,9) అని క్రొత్త నిబంధన నేర్పిస్తుంది. ప్రతి ఆదివారం సంఘముగా కూడి సంఘమనే ఆలయమందు దేవుని మనం ఆరాధిస్తున్నాము. ఆదివారం సంఘముతో కలిసి పరమ పవిత్ర ఆరాధన ఐన దివ్యపూజాబలిలో పాల్గొని, క్రీస్తు శరీర రక్తములైన దివ్యసత్ప్రసాదమును స్వీకరించి, సంఘ సహవాసములో మనం ఎదగాలి. కాబట్టి, సంఘం దేవుని ఆరాధించు స్థలము.

ప్రియ సహోదరీ సహోదరులారా, మన సంఘము దేవుని ఆలయము. దేవుని ఆలయంగా సంఘము దేవున్ని కలిసికొనే చోటు, దేవుని నివాస స్థలము మరియు మన ఆరాధనా స్థలమైయుంది. తన సంఘమునకు దేవుడే ప్రాధన్యతను ఇస్తున్నట్లయితే మనం సంఘమును కాదని, సంఘ సహవాసమును కాదని అనుకున్నట్లయితే యదార్థంగా దేవుని నుండి మనం దూరంగా ఉంటున్నాము అని గ్రహిద్దాం. సంఘ (శ్రీ సభ) ప్రాముఖ్యతను గుర్తించి సంఘములో సజీవమైన సభ్యునిగా, సభ్యురాలుగా జీవిద్దాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి

**బిషప్ ప్రిన్స్ అంతోని**

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు



# మానవ జీవితం

1. "నాలోని ప్రతి అణువును నీవే సృజించితివి. మాతృ గర్భమున నన్ను రూపొందించితివి. నీవు నన్ను అద్భుతముగ కలుగజేసిన భీకరుడవు కనుక నేను నీకు వందనములు అర్పింతును. నీ కార్యములు ఆశ్చర్యకరమైనవి. అది నాకు బాగా తెలియును. నేను రహస్య స్థలమున రూపము తాల్చినపుడు, మాతృ గర్భమున విచిత్రముగా నిర్మితుడనైనపుడు, నీ కంటికి మరుగై యుండలేదు. నేను పిండముగా నున్నపుడే నీవు నన్ను చూచితివి. నాకు నిర్ణయింపబడిన రోజులన్నియు యింకను ప్రారంభము కాకమునుపే నీ గ్రంథమున లిఖింపబడి యున్నవి" (కీర్తన 139,13-16)

2. "దేవుడు ఇక ఇప్పుడు మానవజాతిని కలిగింతము. మానవుడు మమ్ము పోలి, మావలె ఉండును. అతడు నీళ్ళలోని చేపలపై, ఆకాశము నందలి పక్షులపై, నేలమీది పెంపుడు ప్రాణులపై, క్రూరమృగములపై, ప్రాకెడు జంతువులపై అధికారము కలిగి యుండును. అని అనెను. దేవుడు మానవ జాతిని సృజించెను. తన పోలికలో మానవుని చేసెను. స్త్రీ పురుషులనుగా మానవుని చేసెను. స్త్రీ పురుషులనుగా మానవుని సృజించెను" (ఆది 1,26-27).

3. "భయపడకుడు. మీరు అనేక పిచ్చుకల కంటె అతి విలువైన వారు" (మత్తయి 10,31)

4. "ఆకాశమున సంచరించు పక్షులను తిలకింపుడు. అవి విత్తనములను నాటుట లేదు. నూర్పిడులు చేయుట లేదు. గిడ్డంగులలో ధాన్యమును నిలువచేయుట లేదు. అయినను పరలోకమందున్న మీ తండ్రి వానిని పోషించు చున్నాడు. పక్షుల కంటె మీరు విలువైనవారు కారా?" (మత్తయి 6,26).

5. "మీరు దేవుని ఆలయమని, దేవుని ఆత్మకు నివాసమని మీకు తెలియదా? ఎవడైనను దేవుని ఆలయమును

ధ్వంసము చేసినచో దేవుడు వానిని ధ్వంసము చేయును. ఏలయన, దేవుని ఆలయము పవిత్రమైనది మీరే ఆయన ఆలయము"

(1 కొరింతీ 3,16-17).

6. "ఐనను నీవు నరుని నీ కంటెను కొంచెము తక్కువ వానినిగా మాత్రమే చేసితివి. కీర్తి మహిమలకు కిరీటముతో అతడిని అలంకరించితివి" (కీర్తన 8,5)

7. "స్త్రీ తన పసికందును మరచిపోవునా? తన ప్రేవున బుట్టిన బిడ్డ మీద జాలి చూపకుండునా? ఆమె తన శిశువును మరచినను నేను మాత్రము నిన్ను మరువను" (యెషయా 49,15).

8. "నా తల్లి గర్భము నందే దేవుడు దయతో నన్ను తనసేవకై ప్రత్యేకించి పిలిచెను" (గలతీ 1,15).

9. "మానవుడు లోకమంతటిని సంపాదించి తన ప్రాణమును కోల్పోయినచో వానికి ప్రయోజనమేమి? తన ప్రాణమునకు బదులుగా మానవుడు ఏమి ఈయ గలడు?" (మత్తయి 16,26).

10. "ఏలయన, ఆయన వెల నిచ్చి మిమ్ము కొనెను. కనుక మీ దేహముతో దేవుని మహిమ పరపుడు"

(1 కొరింతీ 6,20).

11. "నేను నీ కొరకు మారుగా నరులను త్యజింతును. నీ ప్రాణములకు బదులుగా జాతులను త్యాగము చేయుదును. నీవు నా నేత్రములకు అమూల్యమైన వాడవు. నేను నిన్ను ప్రేమింతును, నిన్ను సన్మానింతును" (యెషయా 43,4).

12. "మేమెుక డెబ్బది యేండ్లు జీవింతుము. దృఢకాయులమైనచో ఎనుబది యేండ్లు బ్రతుకుదుము. కాని ఆ యేండ్లన్నియు బాధావిచారములతో నిండియుండును. మా జీవితము క్షణములో ముగియగా మేము దాటిపోవుదుము" (కీర్తన 90,10).

13. "నరుని వైభవములు శాశ్వతములు కావు. అతడు వధకు గురియైన మృగము వలె చావవలసినదే" (కీర్తన 49,12).

14. "మేము కేవలము పరదేసులవలె అన్యజాతి జనులవలె ఈ జీవితమును కొనసాగించు వారలము. మా పితరులు కూడ అట్లే చేసిరి. మా జీవితము నీడవలె క్షణికమైనది. మేము మృత్యువును తప్పించు కోజాలము" (1 రాజుల దినచర్య 29,15).

**"మీరు నా మాటపై నిలిచియున్నచో నిజముగా మీరు నా శిష్యులై ఉందురు. మీరు సత్యమును గ్రహించెదరు. సత్యము మిమ్ము స్వతంత్రులను చేయును"**

**(యోహాను 8,31-32)**




# మహా శుక్రవారం

**గత సంచిక తరువాయి భాగం**

సిలువ క్రైస్తవుడి జీవితంలో నిత్యకృత్యం. నా సిలువ వేరు. ప్రభువు సిలువ వేరు ప్రభువుది మహా సిలువ. అందుకే ఇది మహాశుక్రవారమైంది. ఆ సిలువ ముందు నా సిలువ చాలా చిన్నది. అంటే నా శ్రమ, నా కష్టం, నా అవమానం, నా వేధన, నా బాధ, ఒక వేళ నాకు మరణ మొచ్చినా, ఆ సిలువలో ఆయన పడ్డ బాధకు, వేధనకు, కష్టానికి, కన్నీళ్ళకి, హింసకు అలాగే మరణానికి ముందు నిలబెడితే అది ఎందుకు పనికిరాదు. యేసు క్రీస్తు సిలువలో పడ్డ ఆ మహా వేధనతో పోలిస్తే నీ జీవితంలో వచ్చే కష్టాలు, కన్నీళ్ళు, కడగండ్లు దాని ముందు ఎందుకు కొరగావు. అందుచేత మన కష్టాల్లో యేసు సిలువ వైపు చూసినప్పుడు అది మనకు ఆదరణను ఇస్తుంది, బలాన్నిస్తుంది, నా కష్టాల్లో, నా బాధలో, నా కన్నీళ్ళలో యేసు సిలువవైపు చూసినప్పుడు కూడ నాకు ధైర్యాన్నిచ్చేది, నాకు బలానిచ్చేది, నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించేది. ఆ మహా సిలువ క్రీస్తు సిలువే! ఎవరైతే సిలువను ఈ రోజే ధ్యానిస్తారో లేక నలభై రోజులు ధ్యానిస్తారో వాళ్ళకి కష్టాల్ని ఎదుర్కోవడం రాదు. కష్టాల కొలిమి గుండా వెళ్ళడం రాదు. తత్ఫలితంగా వారు మేలిమి బంగారంలా తయారు కాలేరు. వారు రాటు తేలిన క్రైస్తవ సైనికుల్లా మారలేరు. అందుకే ప్రతిరోజు మనకు

సిలువ కావాలి. యేసుక్రీస్తును వెంబడించేవారు ఆయనను ప్రతిరోజు వెంబడిస్తారు. అప్పుడప్పుడు కాదు, ఒక వేళ మనం ఆయనను రోజూ వెంబడించే వాళ్ళమైతే రోజూ ఎవరికి వారు తమ సిలువ నెత్తుకోవాలి. అంటే రోజూ కష్టాలుంటాయని అర్థం. అందుకే ప్రభూ "ఏనాటి కీడు ఆనాటికి చాలు" అన్నారు. ప్రతిరోజు కొత్తరకం సుఖం ఏమి వచ్చిపడదు. కాని ప్రతిరోజు కొత్తరకం కష్టం, కొత్త రకమైన అవమానం, కొత్త రకం బాధ, కొత్త రకం హింస, కొత్త రకం కీడు వచ్చి పడుతుంది. అన్యులకు మనకు తేడా ఏమిటంటే వారికి కష్టాలుంటాయి. మనకు కష్టాలుంటాయి. ఇంకా ఎక్కువ ఉంటాయి. కాని వారు సుఖంలో కూడ నవ్వలేరు. కాని మనం కష్టాల్లో కూడ నవ్వగలం. అది క్రైస్తవుడి గొప్పతనం. సిలువ నిన్ను బలపర్చాలి. దేనికైనా సిద్ధపడే రాటుదేలిన క్రైస్తవుడిగా, క్రైస్తవరాలిగా మనల్ని మార్చాలి. సిలువ మనల్ని తాకకపోతే క్రీస్తుతో మనకు సంబంధమే లేదు.

సిలువను మనం ప్రతీ రోజు అనుభవించకపోతే క్రీస్తును మనం అనుభవించినట్టే కాదు, క్రీస్తుతో కల్సి నడిచినట్టే కాదు. సిలువ గురించి మాట్లాడేటప్పుడు ఒక చిన్న అపోహ మనకు ఏర్పడిపోయింది. దాని వల్ల మనం ఒక ముఖ్యమైన విషయం తప్పి పోయాం. ముఖ్యంగా నేటి యువతరం ఇది బాగ అర్థం చేసుకోవాలి. చాలా మంది ఏమనుకుంటారంటే ప్రభువు సిలువలో తన ప్రేమను మాత్రం జాలువార్చాడని, అది ముమ్మాటికి సత్యం. అందులో ఎలాంటి సందేహం లేదు. కాని అది అర్థ సత్యమే! ఆ మరొక అర్థసత్యం తెలియక పోవడం వల్ల ఈ సిలువ చాలా మందికి చులకన అయిపోయింది. చాలా మంది ఏమనుకుంటారంటే "మనం పాపం చేస్తే ఏమైంది లే, సిలువ రక్త ముందిగా కడుక్కోవడానికి!" అందుకే పదే పదే పాపం చేయడం, కడుక్కోవడం! పాపానికి క్షమాపణ అడగడం కూడ కొంత కాలానికి ఏమైపోతుందంటే అది గుండెల్లోంచి రాదు. అది ఒక ఆనవాయితి అయిపోతుంది, యాంత్రికత అయిపోతుంది. మనం దేవుని సన్నిధికి వచ్చి మన పాపాల నిమిత్తం ప్రాయచిత్తం పడుతూ కన్నీళ్ళు కారుస్తామే, ఆ కన్నీళ్ళను కూడ సిలువ రక్తం కడగాలి. ఎందుకంటే మనిషిని పాపం అంతగా పాడు చేసింది.

**చివరి భాగం వచ్చే సంచికలో**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

**మనుష్య కుమారుడు సేవించుటకే గాని, సేవింపబడుటకు రాలేదు (మార్కు 10,45)**



# పునీత బొనవెంతూర్

## (ఫ్రాన్సీసు అస్సీసీ వారి సభ గురువు, బిషప్ మరియు కార్డినల్, వేదాంతశాస్త్రి క్రీ॥శ॥ 1221 - 1274)

పునీత బొనవెంతూర్‌గారు ఇటలీ దేశంలో, టస్కనీ ప్రాంతంలోని బాగ్ నోర్జియో అనే ఊళ్లో పుణ్య దంపతులకు క్రీ॥శ॥ 1218లో పుట్టారు. బొనవెంతూర్ అనేది వారి ఇంటిపేరు. కాని వారి అసలు జ్ఞానస్నానం పేరు జాన్ ఫిదాన్‌జా. ఈ పిల్లవానికి నాలుగు సంవత్సరాల ప్రాయంలో ఘోరమైన వ్యాధికి గురియై చనిపోతాడనుకున్నారు. వారి తల్లి పుతీత ఫ్రాన్సీసు అస్సిసీ వారి మధ్యవర్తిత్వాన ఏక దీక్షగా ప్రార్థించింది. తత్ఫలితంగా తన కుమారుడైన ఆ బాలుడు అద్భుతంగా స్వస్థపరచబడ్డారు. అనాటి నుండి ఆ తల్లి తన కుమారున్ని ఇంటిపేరుతో బొనవెంతూర్ లేక బొనవెంచర్ అని పిలువ సాగింది. బొనవెంతూర్ అంటే 'అదృష్టం' అని అర్థం. ఆ తర్వాత బొనవెంతూర్ గారి తల్లి కృతజ్ఞతా పూర్వకంగా తన కొడుకుని దేవుని సేవకు అప్పగించింది. అప్పటి నుండి ఆ బాలుడు శ్రద్ధగా దైవవాక్యాల్ని వింటూ వాటిని అనుసరిస్తూ నడుచుకునేవారు.

బొనవెంతూర్ గారు తమ 22వ ఏట ఫ్రాన్సీసు వారిసభలో అభ్యర్థిగా ప్రవేశించారు. ఆ సభ పెద్దలు ఆ నవ యువకుని పైచదువులకై ఫ్రాన్సు దేశంలోని పారిస్ నగరానికి పంపించారు. అక్కడ వారు వేద, తర్క శాస్త్రాలను చదువుకున్నారు. 1248లో డిగ్రీ పట్టా పొందారు. వారు ఎప్పుడూ యేసు పడిన శ్రమల గురించే ధ్యానిస్తూ ఉండేవారు. తన విద్యానంతరం అదే కళాశాలలో ఏడు సంవత్సరాలు అధ్యాపకుడుగా పనిచేశారు. క్రీ॥శ॥ 1257లో తమ ఆప్తమిత్రుడు పునీత తోమాస్ అక్వినాస్ (జనవరి - 28 చూడండి) గారితో పాటు వేదాంత శాస్త్రంలో డాక్టరేటు పట్టా పుచ్చుకున్నారు. పునీత అక్వినాస్ గారు పునీత బొనవెంతూరు గారి తెలివి తేటలను చూచి మెచ్చుకొని అంతటి ప్రజ్ఞావంతుడవు ఎలా కాగలిగావని ప్రశ్నించారు. అందుకు బొనవెంతూరు గారు పరిశుద్ధ సిలువ స్వరూపం చూయించారు. ఆ సిలువయే తన జ్ఞాననిధియని బదులిచ్చారు.


దాదాపు అదే సంవత్సరం బొనవెంతూరు గారు గురుపట్టాభిషేకం పొందారు. గురువుగా తన బాధ్యతలు చేపట్టారు. తన కార్యక్రమాలలో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా నడచుకుంటుండేవారు. గురువు కాకముందునుండే వారు అనేక వేదాంత రచనలు చేశారు. అందరు వారు వేదాంత శాస్త్రియని

కూడ పిలువబడ్డారు. వారు వ్రాసిన పుస్తకాలు అద్భుత జ్ఞానాన్ని అందిస్తూ, భక్తి రసంలో ముంచేవి. గురువైన కొద్దికాలానికే తమ 36వ ఏటనే ఫ్రాన్సీసు సభ మఠశ్రేష్ఠులుగా వారు ఎన్నికయ్యారు. ఫ్రాన్సీస్ అస్సిస్సి గారు (అక్టో 4 చూడండి) మరణించిన తర్వాత 31 ఏండ్లకు బొనవెంతూరు గారు ఆ సభ అగ్రస్థానం పొందారు.

ఆ రోజుల్లో ఫ్రాన్సీసు వారిసభలో కొంత అలజడి చెలరేగింది. ఫ్రాన్సీసు వారు ఏర్పాటు చేసిన నియమనిబంధనల ఆచరణ విషయంలో ఆ మఠవాసులు అతివాదులు మితవాదులుగా విడిపోయారు. కట్టుబాట్లు అయిన ప్రార్ధన, ఉపవాసం, బిక్షమెత్తుకొని జీవించుట వంటి విషయాల్లో కఠినతరంగా ఉండాలని తద్వారా నిష్ఠగా సేవ చేయకలుగు తామని కొందరు. కాదు కొంత సడలించి సరళ తరం చేయాలని తద్వారా ఆరోగ్యం దండిగా ఉంటేనే సువార్తాసేవ సక్రమంగా చేయకలుగుతామని మరికొందరు మీ మాంస లేవనెత్తారు. ఇట్టి పరిస్థితుల్లో బొనవెంతూరు గారు అందరికి ఆమోద యోగ్యమైన మధ్యేమార్గాన్ని అనుసరించి నిబంధనావళి సవరించారు. ఆ విధంగా వారు ఈ విషమపరిస్థితిలో 16సం॥లు సభాధిపత్యాన్ని నిర్వహించారు. అందుకే పునీత బొనవెంచర్ గారు "ఫ్రాన్సీస్ అస్సిస్సి గారు నెలకొల్పిన సభకు ద్వితీయ వ్యవస్థాపకులు" అని ఘనంగా పిలువబడ్డారు. వారు ఆ సంస్థ గురించి ఒక పుస్తకాన్ని వ్రాశారు. ఒక రోజు పునీత తోమస్ అక్వైనాస్ గారు పునీత బొనవెంచర్ గారి గదిలోకి వెళ్లారు. "పునీతుల చరిత్ర వ్రాయడానికి పునీతుల (బొనవెంతూరు వారి శిష్యుల)ను విడిచిపోతున్నాను" అన్నారు.

అయితే దేవుని తల్లి, అమలోద్భవి, రక్షణ మాతయైన మేరిమాతను ఆమె పుత్రుడు క్రీస్తునాథుని అనుజ్ఞవల్ల, మరణింపక, పరిశుద్ధ జ్ఞాన శరీరధరికాగా, పరలోక దూతలు ఒక సూర్యాస్తమయం దాటిన పిమ్మట రాత్రి సమీపంచిన వేళ ఆ యమ్మను మోక్షానికి గొంపోయారు. ఇది విశ్వాస సత్యంగా శ్రీసభ ప్రకటించింది కూడ. ఆ సమయంను వందింప చేయాలని పునీత బొనవెంతూర్ గారు తలంచారు. ప్రతి రోజు చీకటి ప్రవేశించిన వెంటనే ప్రతి మఠంలో గంటకొట్టాలని మంగళవార్తజపంతో ఆ తల్లిని ప్రత్యేకంగా గౌరవించాలని క్రీ॥శ॥ 1263లో ప్రారంభించారు. ఆ ప్రార్ధనా సమయంలో దేవదూత గణం ఆ మరియ తల్లిని మోక్షానికి తీసుకుపోవడానికి భూలోకం వచ్చి వెళ్లిన విధమును సంబరంతో ఆచరిస్తుంటారని వారితో పాటు చేరి మనం కూడ ఆ తల్లిని ప్రార్థించడం మంచి కృతజ్ఞతా సూచన అని ఆ పునీతుని ముఖ్యోద్దేశం. ఇటలీలో రోమునగర మంతటా ఈ ఆచారం ప్రారంభించింది. వీరేకావడం విశేషం. అలాగే వారి స్నేహితుడు ఫ్రాన్సుదేశ చక్రవర్తి పునీత లూయిస్ గారి కోరిక మేరకు పునీత బొనవెంతూర్ గారు "యేసు శ్రమల ప్రార్థనా పుస్తకం" వ్రాశారు.


**తరువాయి భాగం వచ్చే సంచికలో**



**గత సంచిక తరువాయి భాగం**

తనను సిలువ మార్గం నుండి ప్రక్కకు మళ్ళించ ప్రయత్నించిన పేతురును మందలించిన తర్వాత యేసు తన శిష్యునిగా ఉండకోరువానికి కావాల్సిన లక్షణాలు తెలియజేశాడు. తనను తాను త్యజించుకొని తన సిలువను మోసుకొని ఆయనను అనుసరించాలి. క్రైస్తవుడు అనగా క్రీస్తువలె తనను తాను త్యజించుకుంటూ అనుదిన సిలువను మోసుకుంటూ క్రీస్తును అనుసరించువాడు. అనగా క్రీస్తును అనుసరించు ప్రతివ్యక్తి కూడా తన స్వార్థమును, అహంభావమును విడనాడి దేవుని వైపు మరలాలి. తన చిత్తంగాక, దైవచిత్త పాలనే తన జీవితపరమావధి కావాలి. ఈ చిత్త పాలనలో, సువార్త విలువల అనుసరణ జీవితంలో ఎదురయ్యే ప్రతికూలతలు, బాధలు, నష్టాలు భరించ సిద్ధమవ్వాలి. అయితే ఈ శ్రమలు, సిలువ వెరచి లోక విలువలైన సంపద సుఖము, పరపతి, వస్తు సముదాయ సేకరణే తమ జీవితపరమావధిగా చేసుకొని జీవించువారు క్రీస్తు తీర్పును, తిరస్కారమును ఎదుర్కొంటారు. ఈ లోకంలో తమ జీవిత సౌఖ్యములను కోల్పోవ ఇష్టపడని వీరు పరలోకంలో తమ జీవితములకు స్థానములు కోల్పోతారు.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**




# భారతభూమి తొలి సువార్తీకుడు

మన క్రీస్తు ప్రభుని పన్నెండుమంది శిష్యులలో ప్రముఖుడుగా పేరొంది “మీరు సర్వలోకమునకు వెళ్లి సువార్తను ప్రకటింపుము” అన్న ప్రభువు వాక్కుకు తలవంచి భారతదేశంలో తన పవిత్ర పాదములను మోపిన గొప్ప పునీతుడు తోమాసు గారు. ఈ పునీతుని పేరు యేసు క్రీస్తుని పన్నెండు మంది (శిష్యుల) అపోస్తులుల పట్టికలో క్లుప్తంగా కనిపిస్తుంది (మత్తయి 10,3; మార్కు 3,18). ప్రభువు పిలుపును ఆలకించి, తన సమస్తాన్ని విడిచి, పూర్ణ మనస్సుతో ప్రభువును వెంబడించారు. యేసు ప్రభువు నుండి తర్ఫీదు పొంది సువార్త ప్రభోదకుడిగా రూపొందినట్లు పలుచోట్లా పరిశుద్ధ గ్రంథం తెలుపుతుంది (లూకా 6,12-16; మత్తయి 10,16-24).

పునీత తోమాసు గారి వ్యక్తిత్వమే ఆయనకు లభించిన ప్రఖ్యాతికి మూలంగా నిలుస్తుంది. ముఖ్యంగా రెండు సందర్భాలో తోమాసు గారి వ్యక్తిత్వం ప్రత్యేకంగా నిలుస్తుంది. మొదటగా తన పరమ గురువు నందు విశ్వాసం, ధైర్య సామర్థ్యాలతో, అద్భుత సాహస పూరితమైనదిగా వ్యక్తమవుతుంది (యోహాను 11,16). యేసు ప్రభువును యూదులు పట్టి, బంధించి, హింసించ వలెనని పొంచి ఉన్నప్పుడు, లాజరు అనారోగ్యము పరిగనించి, పరిస్థితులు బాగులేకున్నను బెతానియా గ్రామానికి వెళ్ళాలని యేసు ప్రభు తెలిపినప్పుడు వెంటనే తోమా గారు ప్రాణాన్ని కూడా లెక్క చేయకుండ తన తోటి అపోస్తులులను ప్రోత్సహించాడు. “మనము కూడ ఆయనతో పాటు వెళ్ళి మరణించుదము”. తన గురువు యేసు ప్రభువే సర్వమని ఆయన జీవితంలోను మరణంలోను బాగం పంచుకోవాలని ఆయనకు ఉన్న కోరిక ఆమోఘం. రెండవదిగా పునరుత్థానమైన ప్రభువు నందు అపనమ్మకంగల అపోస్తులుడని అనుకునే

సంఘటన ఆయన లభించిన ప్రత్యేకతలో అతి ముఖ్య ఘట్టం అని తెలుసుకోవచ్చు. యేసు క్రీస్తు సజీవుడై లేచాడని అతనికి మిగిలిన అపోస్తలులు తెలిపినప్పుడు వెంటనే వారి మాటలతో తన విశ్వాసాన్ని ముగించక వ్యక్తిగత అనుభవం పొందాలని, తన ప్రభువు తనకు దర్శనం ఇవ్వాలని ఆ తర్వాతే విశ్వాసం భహిరంగ పరచాలని ఆశించారు. అందువలననే "నేను ఆయన చేతుల మేకుల గురుతును చూచి అందు నా వ్రేలును ఉంచిననే తప్ప విశ్వసించను" అని పలికారు (యోహాను 20,15).

గ్రెగొరి పాపుగారు వాఖ్యానించినట్లు "తోమాసు గారి అపనమ్మకం మనందరి అవిశ్వాసాన్ని పోగొట్టి, విశ్వాస బద్దులను చేస్తుంది" కన్నులారా చూసి, పునరుత్థాన క్రీస్తునందు సంపూర్ణ విశ్వసముంచిన ఈ అపోస్తలుని ద్వారానే పరమ ప్రభుని ఈ లోకంలో మన భౌతిక నేత్రాలతో చూడని మనం ఆయన యందు విశ్వాసముంచిన దన్యులమగుదుమన్న పరమసత్యాన్ని ఈ ఘట్టం ప్రభోదిస్తుంది. క్రైస్తవ విశ్వాసాన్ని ప్రకటించమన్న ప్రభువు ఆజ్ఞను స్వీకరించి (మత్తయి 28,16-20) పెంతకోస్తు దినాన పవిత్రాత్మను పొంది, తన పరమ గురువుకు సాక్ష్యం పలుకుతూ, సువార్త ప్రభోదనను ప్రారంభించారు. ఆయన వేద ప్రచారక పరిచర్య గురించిన అన్ని వివరాలు కారణాంతరాల వల్ల సంపూర్తిగా మనకు లభ్యం కాలేదు. కాని మొదటి మూడు నాలుగు శతాబ్దాలలో ఇతర గ్రంథాలు, ముఖ్యంగా "పునీత తోమాసు అపోస్తలుల చర్యలు" దీనిని గురించి ఆయన సువార్త ప్రచార జీవితం గురించి వెల్లడించింది. ఈ గ్రంథం ప్రకారం పునీత తోమాసు గారు యెరూషలేము నుండి బయలుదేరి, సిరియా, మెసపొటోమియాలో పర్యటించి తర్వాత సముద్ర ప్రయాణం ద్వారా పెర్షియా, పార్తియా ఉత్తర హిందూస్థానం చేరుకున్నారు. వివిధ మతాలకు స్థావరమును, విద్యకు సంస్కృతికి నిలయమై ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తక్షశిలా నగరం గుండప్పర రాజు పరిపాలించిన స్థలంలో కాలుమోపారు. ఈ పట్టనంలో వర్తకులుగా జీవించు యూదులకు మెస్సయా రాక గురించిన శుభ వర్తమానాన్ని తోమాసు అందచేసారు. అధిక పట్టుదలతో తక్షశిల నగర పరిసర ప్రాంతాలలో కూడ తోమాసు బోధనవల్ల ఆ ప్రజలు కూడ తమ పాపాల గురించి పశ్చాత్తాపపడి, దేవుని అనంత కరుణను పొందారు. ఆయనకు లభించిన శక్తివల్ల అనేక మందికి వారి సమస్యల నుండి పరిష్కారం ఇచ్చి వారి వ్యాధుల నుండి స్వస్థపరిచారు.

ఈ విధంగా క్రీస్తుని అనుభవం పొందిన పునీత తోమాసు గారు విలువైన తన రక్తాన్ని ధారపోసి భారతవనిలో క్రీస్తు సువార్త నిజాలను నాటారు. నాటి నుండి నేటి వరకు మనమంతా ఆధ్యాత్మికంగా బలపడుతూ ఆ సజీవ దేవుని ఆశీస్సులను పొందుతున్నామంటే దానికి కారణం పునీత తోమాసుగారు. ప్రభుతో జీవించిన భాగ్యశీలి తోమాసు గారు మన దేశంలో తన రక్తాన్ని చిందించి సువార్త బోధించడం మన భారతదేశ అదృష్టం.

**పునీత తోమాసు గారు మనందరి కోసం ప్రార్థించునుగాక**

# శుభవచనం బైబిల్ క్విజ్

**మత్తయి సువార్త 14-28 అధ్యాయాలు**

పేరు ..........................ఇంటి పేరు.......................విచారణ ............................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

ఫోన్ నెంబర్................................

1) మా వద్ద ........................ రొట్టెలు ............................ చేపలు తప్ప మరేమియు లేవు అన్ని వారు ప్రత్యుత్తర మిచ్చిరి.

2) వెంటనే యేసు వారితో ........................., ....................... వహింపుడు నేనే కదా! అని పలికెను.

3) మీలో ఎవడైన .......................కాదలచిన, అతడు మీకు ................................ ఉండవలయును.

4) మిమ్ము ఎవరు ...................................................... కుందునట్లు మెలకువతో ఉండుడు.

5) యేసును ...................................................... కొట్టించి సిలువ వేయుటకు వారికి అప్పగించెను.

6) ఇహపరములందు నాకు ................................................................ మీయబడినది.

7) నీతిమంతులు ........................................................................ ప్రవేశింతురు.

8) పిలువబడి వారు అనేకులు, కాని ........................................................................... కొందరే.

9) చక్రవర్తివి, చక్రవర్తికి దేవునివి ........................................................................ చెల్లింపుడు.

10) ఏలయన ................................................................. నుండి దురాలోచనలు పుట్టు చున్నవి.

11) అచట వారి యెదుట .......................................................... రూపాంతరము చెందెను.

12) అయినను ఇట్టి దానిని ..........................., ......................తప్ప మరి ఏ విధమునను వెడలగొట్ట శక్యము కాదు.

13) ఇట్టి చిన్న వానిని ................................................ స్వీకరించు వాడు నన్ను స్వీకరించుచున్నాడు.

14) ఈ చిన్న వారిలో ఎవరిని ....................................................................... .

15) చిన్న బిడ్డలను ............................................................ రానిండు. వారలను అటంక పరపకుడు.

16) దేవుడు జతపరచిన జంటను ............................................................వేరు పరుపరాదు.

17) నీవు ...................................................... దేవుని కుమారుడవైన క్రీస్తువు అని సమాధానమిచ్చెను.

18) నా ఆలయము .................................................... అనబడును అని వ్రాయబడి యున్నది.

19) కట్టకడ వరకు నిలకడగా ఉన్న వాడే ...............................................................పొందగలడు.

20) కపట ...................................................... అనేకులు బడలుదేరి ఎందరినో, మోసగింతురు.

21) కనుక మెలకువతో ఉండుడు. ఏలయన ............................................ ఆ గడియను మీరెరుగరు.

22) వారొక .................................................................. పాడి ఓలివు కొండకు వెళ్లిరి.

23) మీరు శోధనలకు గురి కాకుండటకు ............................................................... ప్రార్థింపుడు.

24) ఆకాశము నుండి .............................................. వచ్చుటయు, మీరు చూచెదరని చెప్పుచున్నాను.


25) వివేకవంతులు తమ కాగడాలతో పాటు పాత్రలలో ........................................... తీసికొని పోయిరి.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ జూలై నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: మార్కు సువార్త 1-16 అధ్యాయాలు**

# ఇంద్ర ధనుస్సు

యేసు తోమాతో "నీ వ్రేలు ఇక్కడ ఉంచుము. నా చేతులు చూడుము. నీ చేయి చాచి నా ప్రక్కలో ఉంచుము. అవిశ్వాసివి కాక, విశ్వాసివై ఉండుము" అని చెప్పెను. అపుడు తోమా "నా ప్రభూ! నా దేవా!" అని పలికెను. "నీవు విశ్వసించినది నన్ను చూచుట వలన కదా! చూడకయే నన్ను విశ్వసించువారు ధన్యులు" (యోహాను 21,27-29). ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:.................................వయస్సు.......తరగతి.......స్థలం....................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ జూలై నెల 25 తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్మలను పిలుస్తున్నాడు"

**"దేవుడు పిల్లవాని ఏడుపు వినెను. దేవదూత ఆకాశము నుండి 'హాగారు! నీకేమి ఆపద కలిగినది? భయపడకుము. దేవుడు నీవు పడవేసిన చోటు నుండి పిల్లవాని యేడ్పు వినెను. ఇకలెమ్ము, పిల్ల వానిని లేవనెత్తి చంకనబెట్టుకొనుము. అతడు ఒక మహా జాతికి మూల పురుషుడగును' అనెను" (ఆది 21,17-18)**

**ప్రియమైన చిన్నారులారా...!**

పిల్లలంటే మన యేసయ్యకు అమితమైన ప్రేమ. అమితమైన ఇష్టం. పరిశుద్ధ గ్రంథములో పిల్లలను దేవుడు ఎలా అక్కున చేర్చుకున్నారో తెలుసుకుందామా?

**1. యిష్మాయేలు (ఆది 21,17-18)**

యిష్మాయేలు అనే బాలుని తల్లి హాగారు. అరణ్యములలో తిరుగాడుతూ పసిబిడ్డకు నీళ్ళు కూడా దొరకని స్థితిలో పొదకు దూరంలో బాబును పడవేసింది. దాహంతో ఏడుస్తున్న ఆ చిన్నారి ఏడుపును దేవుడు విన్నాడు. తన దూతను పంపి ఆ తల్లి కన్నులు తెరచి నీటితో నిండిన నూతిని చూపాడు. చిన్నారుల కన్నీటిని తుడిచే దేవుడు మన దేవుడు. చిన్నారులను ఎత్తుకొని, హత్తుకొని మనసారా దీవించే దేవుడు మన యేసయ్య. నీ కన్నీటికి గొప్ప వెలనిచ్చే దేవుడు మన యేసయ్య.

**2. యోసేపు (ఆది 37,5-11)**

యోసేపు అనే బాలుడు కల కన్నాడు. ఆ కలలో అతని తల్లిదండ్రులు మరియు సోదరులు అతనికి సాష్టాంగపడి నమస్కరిస్తున్నట్లు కనిపించింది. ఆ కలను గురించి తన అన్నలకు చెప్పినప్పుడు వారు అసూయ పడ్డారు. కాని, చివరికి కష్ట పరిస్థితులలో ఆ కల నిజమయ్యింది.

**3. సమూవేలు (1 సామువేలు 2,18-21)**

దేవుని ఆలయంలో పెరిగిన బాలుడైన సమూవేలు భక్తి శ్రద్ధలను చూసి దేవుడు మెచ్చుకున్నాడు. సమూవేలును కానుకగా దేవుని సేవకై ఇచ్చిన అతని తల్లికి యావే అనుగ్రహము వలన మరల ముగ్గురు మగబిడ్డలు, ఇద్దరు ఆడబిడ్డలు పుట్టారు.

పిల్లలూ! మన యేసయ్య మనకు మంచి స్నేహితుడై మన చేయి పట్టుకొని నడిపించుతారు. ఆయన దీవెనలతో మనం ప్రార్థనలో, చదువుల్లో, విధేయతలో ముందుందాం. మన కలలను మన దేవుడు తప్పక నెరవేరుస్తాడు.



# విశ్వాస ప్రకటన

యేసు క్రీస్తు నందు మరియు ఆయన రక్షణ కార్యమునందు సంపూర్ణ విశ్వాసము కలిగి ఉండుటయే, మన రక్షణకు మనము తీసుకొనవలసిన ప్రథమ చర్యయై ఉన్నది. ఆ పిమ్మట ఆయన కోరినట్లు ఆయన చిత్తప్రకారము, వాక్యానుసారము, ఆజ్ఞాను సారము మనము నడువవలసి ఉంటుంది. భయంతోనో, లేక ఏదో డ్యూటీ చేస్తున్నాం అన్న భావనతోనో, ఒక మతాచారం పాటిస్తున్నట్లో కాక ఆయన మీద ప్రేమతో విశ్వాస జీవితం జీవించాలి. 'నా పాప పరిహార్థం, లోక పాప పరిహారార్థం సిలువపై తన ప్రాణమును త్యాగము చేసిన ఆయన యొక్క మహోన్నత ప్రేమకు బదులుగా, నేనాయనను త్రికరణ శుద్ధిగా ప్రేమిస్తున్నాను' (గలతీ 2,20).

**1. రక్షణ పొందుటకు మనమేమి చేయవలెను?**

అపోస్తలుల కార్యములు 16,30-31లో చెరసాల అధికారి ప్రశ్నకు తగిన జవాబు మనము కనుగొనగలము. "నీవు ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము. అటులచేసినచో నీవు, నీ కుటుంబమును రక్షింపబడుదురు". "నీ నోటితో యేసు ప్రభువు అని ఒప్పుకొని, మృతులలో నుండి దేవుడు ఆయనను లేవనెత్తెనని నీ హృదయమున నీవు విశ్వసించినచో నీవు రక్షింపబడుదువు. మానవుడు హృదయముతో విశ్వసించి నీతిమంతుడగును. నోటితో ఒప్పుకొని రక్షణము పొందును. ప్రభు నామమున ప్రార్థించు ప్రతి వ్యక్తియు రక్షింపబడును" (రోమా 10,9-13).

**2. యేసును గూర్చి ఎన్నడును వినని వారు ఎలా రక్షింపబడుదురు?**

సువార్తను అందరితోను పంచుకోవాలి. అది ఆగత్యం (అ.కా. 1,8; మార్కు 16,15). అయితే యేసు క్రీస్తుని గూర్చిన సువిశేషాన్ని ఆయన లోకాన్ని రక్షించిన విషయాన్ని ఎన్నడు వినే అవకాశం లభించని వారికి, వారి యొక్క మనస్సాక్షిని బట్టి దేవుడు తీర్పు ఇస్తాడు (రోమా 2,14-16). దైవ భయం, సత్ప్రవర్తన కలిగిన క్రైస్తవేతరులకు దేవుడే రక్షణ సువార్తను వినే అవకాశం కల్పించి రక్షిస్తాడు. యేసును గూర్చి ప్రచురించుటకు దైవజనులను వారి యొద్దకు దేవుడు నడిపిస్తాడు. ఉదా: ఫిలిప్పుతో మాట్లాడి ఇతియోపియా కోశాధికారి చెంతకు నడిపించారు ఆత్మ దేవుడు (అ.కా. 8,26-38) పౌలు చెంతకు అననియాను దర్శనాల ద్వారా నడిపించారు ఆత్మ (అ.కా. 9వ అధ్యాయం) కొర్నేలు ఇంటికి పేతురును దర్శనాలతో నడిపించారు ఆత్మ (అ.కా. 10వ అధ్యాయం).

**3. యేసు క్రీస్తుని నమ్మినవారు అనగా రక్షణానుభవం పొందినవారు నశిస్తారా?**

తాము ఒకసారి రక్షణలోకి వచ్చాం కనుక ఏంచేసిన, ఫరవాలేదు అనుధీమాతో పాత, పాప జీవితానికి వెళ్ళిపోతే రక్షణ కోల్పోయి నశిస్తారు. “జ్ఞానవృద్ధిని కలిగిన వారిని తిరిగి పశ్చాత్తాపంలోకి తెచ్చుట ఎట్లు? ఒకప్పుడు వారు జ్ఞానజ్యోతిని పొంది పరలోక వరమును చవిచూచిరి. పవిత్రాత్మలో భాగస్వాములైరి. ఐనను భ్రష్టులైరి. వారిని పశ్చాత్తాపమునకు తిరిగి మరల్చుట అసాధ్యము” (హెబ్రీ 6,4-6). ఈ పడుబాటును గూర్చి పేతురు గారు ‘కుక్క కక్కిన కూటికి ఆశించినట్లు’ అని లోకొక్తితో పోల్చి చెప్పారు (2పేతు 2,20-21). అందుకే పౌలు గారు హెచ్చరించారు “భయముతో జాగరూకతతో మీ రక్షణమునకై శ్రమింపుడు” (ఫిలి 2,12-13; 3,12-13).

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త


2022 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక ఫిబ్రవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.

2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/-లు, రెండవ బహుమతి రూ॥ 8,000/-లు, మూడవ బహుమతి రూ. 6,000/- సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# బైబిల్ దృశ్యమాలిక


యెహోవా వారిని క్షమించాడు. "మోషే" మళ్లీ ఆజ్ఞలు వ్రాయించుకొని వచ్చాడు.
ఈ రక్తం యెహోవా మీతో చేసిన ఒడంబడికకు గుర్తు ఈ ఒప్పందము మీరితే మీ రక్తం చిందబడుతుంది.
మేము ఎల్లప్పుడూ విశ్వాసంతో ఉంటాము.
ఆజ్ఞల పలకలను ఒక మందసములో ఉంచి వాళ్ళు తమతో మోసుకొని వెళ్లారు. మేఘ రూపంలో దేవుడు వారికి దారిచూపాడు.
ఇదిగో ఇక్కడ కొలను ఉంది! గుడారాలు వేద్దాం


యెహోవా వారిని క్షమించాడు! "మోషే" మళ్లీ ఆజ్ఞలు వ్రాయించుకొని వచ్చాడు.
యెహోవా మనకు ఇస్తానన్న దేశం ఈ కొండకు అవతల ఉంది మనం కదలి వెళ్ళే ముందు మీరు వెళ్లి అక్కడ పరిస్థితులను చూడండి. కోటలను ద్వారాలను ముఖ్యంగా గమనించండి.
కొన్ని రోజులకు గుఢాచారులు తిరిగి వచ్చారు.
ప్రభువు మనకిచ్చే భూమి పాలూ తేనెలు ప్రవహించే దేశం!!
కానీ రాక్షసులు నివసిస్తున్నారక్కడ. మహా నగరాలున్నాయి. పెద్ద పెద్ద కోటలు కూడా.
???

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

## మత్తయి సువార్త 1-14 అధ్యాయాలు

1). ఈసాకు (1,2)

2). నీతిమంతులు, సూర్యుని (13,43)

3). ఐదు రొట్టెలు, రెండు చేపలు (14,17)

4). బప్తిస్మ యోహాను (11,11)

5). పాపములు (9,2)

6). శతాధిపతి (8,13)

7). బలహీనతలను (8,17

8). హృదయముండును (6,21)

9). ప్రేమింపుడు (5,44)

10). దేవుని (5,8)

11). పాదరక్షలు (3,11)

12). మాట (4,4)

13). క్రీస్తు (1,16)

14). వెలుగై (5,14)

15). జీవమునకు (7,14)

16). రోగములను (8,17)

17). కరుణింపుము (9,27)

18). నోటిమాట (12,34)

19). కనికరమును (12,7)

20). సిలువనెత్తుకొని (10,38)

21). యుక్తులై, నిష్కపటులై (10,16)

22). కారుణ్యము (9,13)

23). దేవుడు మనతో (1,22-23)

24). దైవరాజ్యము (5,3)

25). సంపదలను (6,20)

**వచ్చే నెల పాఠ్యాంశం: మార్కు సువార్త 1-16 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com